

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 26 ఏప్రిల్ 2025 6 పేజీలు




### అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి

# గ్రామ గ్రామాన వివరించాలి

- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి
- ఎన్నికల్లో అంబేద్కర్ గారిని ఓడించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది
- కనీసం భారత రత్న ఇవ్వడానికి కూడా కాంగ్రెస్ పార్టీకి మనసు రాలేదు
- పార్లమెంట్ భవనంలో ఆ మహనీయుని విగ్రహం పెట్టిన చరిత్ర బీజేపీది
- ఆ మహనీయుని ఆశయాల సాధన బీజేపీ, నరేంద్ర మోదీతో సాధ్యం
- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

2లో




### జిల్లా కేంద్రాలలో భూభారతి చట్టాలపై

# ఇప్పటికే అవగాహన ప్రారంభం

- త్వరలో మండల కేంద్రాలలో కూడా అవగాహన
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 14 ఏప్రిల్ 2025 నుండి మీ సేవా కేంద్రంలో భూ సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే భూ భారతి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా శుక్రవారంజుక్కల్ మండల కేంద్రంలోని రైతువేదిక, బిచ్కుంద మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందు లో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల (మిగతా 2లో)



### కొనుగోలు కేంద్రాల్లో

# ప్రారంభం కాని.. ధాన్యం తూకం

- వాతావరణం మార్పుతో ఆందోళనలో అన్నదాతలు
- అకాల వర్షం పడితే ధాన్యం తడుస్తుందన్న ఆందోళనలో రైతన్నలు
- హమాలీల కొరత కారణం అంటున్న నిర్వాహకులు

సూర్య నిజాంసాగర్

నిజాంసాగర్ మహమ్మద్ నగర్ మండలాల్లోని కొన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీల కొరత కారణంగా వరి ధాన్యం తూకం చేయడం ప్రారంభం కాకపోవడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. వాతావరణంలో మార్పు రావడంతో అకాల వర్షం కురిస్తే ధాన్యం తడిసిపోతుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అడిగితే హమాలీలు రాకపోవ డంతో ధాన్యం తూకం చేయడం లేదని సమాధానం ఇస్తున్నారు. హమాలీలు వస్తామని చెబుతూ రావడంలేదని నిర్వాహకులు తెలిపారు. .అచ్చంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ని ఆరేడు గ్రామంలో హమాలీల కొరత కారణంగా ధాన్యం తూకం చేయడం ప్రారంభం కాలేదని సహకార (మిగతా 2లో)



### మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న

# నిర్భయంగా షీటీంలను సంప్రదించండి

సూర్య కామారెడ్డి ప్రతినిధి

- కామారెడ్డి జిల్లా - షీ టీం 2లో

మహిళల రక్షణలో ముందుంటోంది

- మహిళల రక్షణ కొరకే షీ టీం
- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర



# ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

- మాజీ మంత్రి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ముక్త కంఠంతో అందరూ ఈ దాడిని ఖండిస్తూ చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించాలన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లోని పర్యటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకొని వారిపై జరిగిన భయంకరమైన ఉగ్రదాడిని కండిస్తున్నాం అని అన్నారు. ఇది అమానవీయ చర్య అని విచారం (మిగతా 2లో)



# అంబేడ్కర్ జీవిత చరిత్ర గురించి గ్రామ గ్రామాన వివరించాలి




**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ BR అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆ మహనీయుని జీవిత చరిత్ర పై జిల్లా కేంద్రంలోని రోటరీ క్లబ్ భవనంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది. మొదట మొన్న కాశ్మీర్ లో ఉగ్రవాదు ల దాడిలో చనిపోయిన వారికి సంతాపం తెలియజేస్తూ మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ %దీ=% అంబేడ్కర్ జీవిత చరిత్ర గురించి గ్రామ గ్రామాన, వాడవాడలో సమావేశాలు పెట్టీ వివరించాలనీ అన్నారు. ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన చరిత్ర ఆ మహనీయునిధి అని ప్రతి బీజేపీ కార్యకర్త ఈ విషయంలో ముందుకు రావాలని అన్నారు. చిన్న నాటి నుండి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి ప్రపంచంలోనే అతి పెద్ద భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే స్థాయికి ఎదగటం లో ఆయన జీవితం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన అవసరం ఉందని అన్నారు. ముఖ్య వక్త గా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ స్వతంత్రం అనంతరం లోకసభ ఎన్నికల్లో అంబేద్కర్ గారిని ఓడించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని, తమ కుటుంబ సభ్యులకు భారత రత్న లు ఇప్పించుకున్న చరిత్ర కలిగిన నెహ్రూ కుటుంబ సభ్యులులకు అంబేద్కర్ గారికి భారత రత్న ఇవ్వడానికి కూడా మనసు రాలేదనీ అన్నారు. బీజేపీ సంకీర్ణం లోని ప్రభుత్వం వారికి భారత రత్న ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యే వరకు కూడాపార్లమెంట్ భవనంలో ఆ మహనీయుని విగ్రహం లేదని,ఆయన విగ్రహాన్ని పార్లమెంట్లో ప్రతిష్టించిన చరిత్ర బీజేపీ ది అని గుర్తు చేశారు. ఆ మహనీయుని ఆశయాల సాధన బీజేపీ, నరేంద్ర మోదీ గారితో సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, మాజీ అరుణా తార, మాజీ మంత్రి నేరేళ్ళ ఆంజనే యులు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, కామరెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు రాంరెడ్డి, రంజిత్ మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, రాము, రవీందర్ రావు, కార్యక్రమ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రాలలో భూభారతి చట్టాలపై ఇప్పటికే అవగాహన ప్రారంభం

(మొదటి పేజి తరువాయి)

రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖా స్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవ సాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి%ష్ట్ర%లో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణిలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. హక్కుల రికార్డుల్లో ఉన్న వ్యక్తి లైసెన్సు గల సర్వేయర్ తో భూమి సర్వే చేయించుకొని మ్యాప్ తయారు చేయించుకున్నట్లయితే మండల సర్వేయర్ సరి చూసిన తర్వాత తహసీల్దార్ పాసుపుస్తమలో సర్వే మ్యాప్ ను ఉంచడం జరుగుతుందన్నారు. ఏ మైన భూ సమస్య ఉంటే సదరు పార్టీలకు నోటీసులు జారీ చేయాలని ఎవిడెన్స్ రికార్డు చేయాలనీ స్పీకింగ్ ఆర్డర్స్ స్పష్టమైన రీమార్కులతో నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం మీ సేవలో దరఖాస్తు పెడితే భూ భారతి చట్ట ప్రకారం విచారణ చేపట్టి నిర్ణీత సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలపై విచారణ చేసి స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం లింగంపేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుచున్నదని తెలిపారు. ప్రజలందరూ భూ భారతి పై అవగాహన కల్పించుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పంటలు సాగు చేసే పొలాల్లో ఫాం పాండ్స్ నిర్మించుకోవాలని, భూ గర్భ జలాలు అంతరించి పోతున్న తరుణంలో వర్షపు నీటిని భూమిలోకి ఇంకిపోయేవిధంగా ఫాం పాండ్స్, ఇంకుడు గుంతలు, కాంటూరు కందకాలు ఏర్పాటుచేసుకోవాలని రైతులకు సూచిం చారు. వీటి నిర్మాణాలవలన భూగర్భ నీటి సాంద్రత పెరుగు తుందని తెలిపారు. ప్రతీ గ్రామ పంచాయతీలో కనీసం 5 ఫామ్ పాండ్స్ నిర్మించాలని, ఉపాధి హామీ పథకం క్రింద ఈ పనులు చేపట్టవచ్చని తెలిపారు. ఉపాధి హామీ సిబ్బంది రైతులకు వివరించి ప్రోత్సహించాలని తెలిపారు.జుక్కల్ లో జరిగిన అవగాహన సదస్సులో రైతులు రమేష్, రాములు మాట్లాడుతూ రైతుల సమస్యలు దృష్టిలో పెట్టుకొని భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. స్థానిక అధికారులు ద్వారా సమస్యలు పరిష్కరించే విధంగా చట్టం తేవడం మంచి పరిణామం అని అన్నారు. అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు భూ భారతి పై రూపొందించిన వీడియో ప్రదర్శించారు. ఈ సదస్సులోఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం లను సంప్రదించండి

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని విద్యార్థినులు మరియు మహిళా భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న షీ టీం సభ్యులు సౌజన్య, ప్రవీణలను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర శుక్రవారం స్వయంగా అభినందించారు. పాఠశాలలు, కాలేజీల్లో “గుడ్ టచ్ – బ్యాడ్ టచ్” లాంటి కీలక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థులకు సరైన మార్గదర్శనం అందించినందుకు ఈ ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లకు క్యాష్ రివార్డు ప్రదానం చేశారు. షీ టీం నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు కొత్త చట్టాలపై సమాచారం ఇవ్వడమే కాక, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన కౌన్సిలింగ్ అందిస్తు న్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతూ, నిబంధనల ప్రకారం సున్నితంగా పరిష్కారాలు కనుగొంటున్నారు. జిల్లా ప్రజలకు షీ టీం అందుబాటులో ఉండే నంబర్: 8712686094 “మీ రక్షణ మా బాధ్యత” అన్న నినాదంతో, కామారెడ్డి షీ టీం విద్యార్థినులు, మహిళా భద్రత కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. విద్యార్థినులు మరియు మహిళలు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు భయపడకుండా ధైర్యంగా ముందుకు రావాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన వారిని రక్షించడమే కాక, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి భరోసా ఇచ్చారు.




# ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

(మొదటి పేజి తరువాయి)

వ్యక్తం చేస్తూ.. ఉగ్రవాద దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని బహిరంగంగా కఠినాతి కఠినంగా శిక్షించాలని కలలో కూడా ఇలాంటి చర్యలు పాల్పడాలంటే వెన్నులో వణుకు పుట్టే విధంగా శిక్ష అమలు చేయాలన్నారు. కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని భారతదేశాన్ని మాత్రమే కాకుండా యావత్ ప్రపంచాన్ని కుదిపేసింది. ఈ దాడిలో చాలా మంది పర్యాటకులు చనిపోయారు. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఉగ్రవాదానికి మతం ఉండదని చిన్న చీమకు కూడా హాని తలపెట్ట వద్దని ఇస్లాం చెప్తుంది అన్నారు. ప్రభుత్వం ఉగ్రవాదంపై తీసుకునే ఎలాంటి చర్య అయినా సరే మా మద్దతు ఉంటుంది. మానవత్వం ఉన్నవారు ఎవరైనా సరే ఈ హేయమైన చర్యను ఖండించాల్సిందే అన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రారంభం కానీ ధాన్యం తూకం

(మొదటి పేజి తరువాయి)

సంఘం కార్యదర్శి సంగమేశ్వర్ గౌడ్ తెలిపారు. గున్కుల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోని నర్వ బూర్గుల్ సింగీతం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో హమాలీల కొరత కారణంగా తూకం ఇంకా ప్రారంభం కాలేదని సహకార సంఘ కార్యదర్శి రాములు తెలిపారు. ఐకెపి ఆధ్వర్యంలో ప్రారంభమైన హసన్ పల్లి, గిర్నితాండ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు హమాలీల కొరత కారణంగా ఇంకా తూకం ప్రారంభం కాలేద ని ఐకెపి మండల ఎపిఎం రామ్ నారాయణ గౌడ్ తెలిపారు. ప్రారంభమైన కొనుగోలు కేంద్రాల్లో హమాలీలు తక్కువగా ఉండడంతో తూకం నెమ్మదిగా కొనసాగుతోంది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలు పెరిగిపోయాయి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తూకం ప్రారంభంకానికి కేంద్రాల్లో తూకం ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం తూకాన్ని వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

# మహిళా పైఎలుగుబంటి దాడీ

**సూర్య,భీమ్‌గల్:**



భీమ్‌గల్ మండలం రహత్ నగర్ గ్రామానికి చెందిన మహిళపై ఎలుగుబంటి దాడి చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మంజుల తునికి ఆకు సేకరణ నిమిత్తం అడవిలోకి శుక్రవారం వెళ్ళింది. తునికి ఆకును అడవిలో సేకరిస్తున్న సమయంలో వెనుక నుండి వచ్చిన ఎలుగుబంటి దాడి చేసింది. ఈ దాడిలో మంజుల పిక్క భాగం లో తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు గాయల పాలైన మంజుల ను 108 లో భీమ్‌గల్ కు అక్కడి నుండి మరింత మెరుగైన చికిత్స నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. 108 ఈఎంటీ అంబదాస్, పైలట్ తిరుపతి గాయపడిన మంజులకు ప్రాథమిక చికిత్స అందించి ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

# తుపాకీ వెంకటేష్ వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ ,మాజీ ఎంపీటీసీ లు...!

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని ఆజామాబాద్ లో శుక్రవారం తుపాకి వెంకటేష్ వివాహ వేడుకల్లో మాజీ జెడ్పిటిసి సామెల్, మాజీ ఎంపిటిసి సంతోష్ కుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ జెడ్పిటిసి సామెల్, మాజీ ఎంపిటిసి సంతోష్, పాటు ఆయ నాయకులు కుడుముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు .



# నూతన డిగ్రీ అడ్మిషన్ల కోసం అధ్యాపకుల ప్రచారం

**సూర్య మోర్తాడ్**

మోర్తాడ్ మండలం పరిధి గ్రామాల్లో నూతనంగా డిగ్రీ కళాశాలలో చేరే విద్యార్థుల అడ్మిషన్ల కోసం కళాశాల అధ్యాపకులు శుక్రవారం స్వయంగా ప్రచారం చేపట్టారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టీ. పెద్దన్న ఆదేశాల మేరకు ఈ ప్రచార కార్యక్రమం చేపట్టినట్లు అధ్యాపకుల బృందం తెలిపారు. ఉదయం నుండి చేపట్టిన ఈ ప్రచార కార్యక్రమంలో అధ్యాపకులు 4 బృందాలుగా ఏర్పడి గ్రామ గ్రామాన ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలో కళాశాలకు సంబంధించిన బ్యానర్ను చేతబట్టి, వాల్పోస్టర్లు అతికిస్తూ, మైక్ ద్వారా మా కళాశాలను ఎంచుకోవలాని చెప్పడానికి గల కారణాలను క్లుప్తంగా వివరిస్తూ, ప్రచారం నిర్వహించారు. 5 మండలాలైన మోర్తాడ్, ఏర్గట్ల, వేల్పూర్, మెండోరా, కమ్మర్పల్లి, మండలాలకు సంబంధించిన 33



గ్రామాల్లో విజయవంతంగా ప్రచారం పూర్తి చేశారు. సుమారు 7.25 కోట్ల వ్యాయం తో నిర్మించిన భవనం, ఇందులో 32 విశాలమైన గదులు, చదువుకునేందుకు విద్యార్థులకు అనువైన ప్రదేశం, ప్రశాంతమైన వాతావరణం, ప్రకృతి వాతావరణంలో అన్ని వసతులు కలిగిన మా డిగ్రీ కళాశాలలో చేరాలని, కళాశాల అధ్యాపకుల బృందం విద్యార్థులను కలిసి నేరుగా కోరడం జరిగింది. అంతేకాకుండా ఉచిత అడ్మిషన్లు, స్కాలర్షిప్, బస్ పాస్, సౌకర్యంతో పాటు ప్రభుత్వ ఉద్యోగ కోచింగ్, కూడా నిర్వహించబడుతుందని విద్యార్థులకు అధ్యాపక బృందం వివరించారు. ఎప్పుడు ఈ విధంగా ప్రచారాన్ని చూడని ఆయా గ్రామస్తులు ఇలాంటి సౌకర్యాలు కల్పిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, ప్రచారం చేపట్టడం చాలా బాగుందని, డిగ్రీ కళాశాల అధ్యాపక బృందాలను ప్రశంసించారు. ప్రస్తుతం ఏదైతే ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారు చేపట్టిన ప్రచారం, విద్యార్థులకు కలిగించే నమ్మకం, ఇలా ప్రతి ప్రభుత్వ కళాశాల అధ్యాపక బృందం ప్రచారం నిర్వహించి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగిస్తే, అడ్మిషన్లు పెరిగే అవకాశాలు ఉంటాయనె అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రచార కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మర్రిపల్లి భూపతి, కోఆర్డినేటర్ యు. దశరథ్, రవీందర్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో పిల్లల్లో సృజనత్మకతను వెలికి తీసేందుకు బాలభవన్ వేదిక

**- డీఈవో అశోక్ కుమార్**

**సూర్య - మోపాల్**

వేసవి సెలవుల్లో పిల్లల్లో దాగి ఉన్న సృజనత్మాకతను వెలికి తీసేందుకే బాల భవన్ ఒక వేదిక అని డీఈవో అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం నగరం లోని బలభవన్ లో నిర్వహించిన ప్రత్యేక వేసవి శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి పార్సి అశోక్ హాజరై నటరాజ విగ్రహానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా డీఈవో మాట్లాడుతూ చిన్నారుల్లో దాగివున్న సృజనత్మకతను వెలికి తీయడం తో పాటు వారి మానసిక ఉల్లసానికి జిల్లా బాల్ భవన్ పని చేస్తుందని అన్నారు.



సంవత్సరం పొడవున పుస్తకాలతో కుస్తీ పడుతున్న పిల్లలకు ఈ శిక్షణ ఆటవిడుపు అన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో అట పాటలతో పాటు, సంగీతం, నృత్యం, చిత్ర లేఖణం, మ్యాజిక్, నీతి, కథలు, యోగ, నాటకం, స్కెటింగ్, టైలరింగ్, కర్ర సాము, మొదలగు 30 రకాల అంశాల్లో వారికి నచ్చిన అంశాల్లో వారు శిక్షణ తీసుకోవచ్చని అన్నారు. బాలభవన్ ఇంచార్జీ సూపరిండెంట్ మల్లాది ఉమా బాల, రివార్డ్స్ ప్రత్యేక వేసవి శిక్షణ తరగతులు ఇన్చార్జ్ గా వ్యవహరిస్తున్న రిటైడ్ బాలభవన్ సూపరిండెంట్ విఠల్ ప్రభాకర్, బలభవన్ సిబ్బంది సేవలను డీఈవోఅభినందించారు. మెజేషియన్ జాదూ యుగేందర్ రంఘానాథ్ చూపిన ఇంద్రజల అంశాలు విశేషంగా ఉన్నాయని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో బలభవన్ సిబ్బంది వెంకట లక్ష్మి,పుష్పలత, లక్ష్మి,శ్వేత,శ్రీ లత, నమిత, సోనాలి,గణేష్ తదితరులు పాల్గొన్నారు. పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నందుకు వారిని అభినదించారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం రద్దుచేయండి

**- అయ్యల సంతోష్**

**సూర్య -బాన్సువాడ**



వేసవిసెలవుల్లోఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు రద్దుచేయాలని కామారెడ్డి జిల్లా ఎస్జీటీ ఉపాధ్యాయ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యల సంతోష్ డిమాండ్ చేశారు. బాన్సువాడ కుచెందిన ఉపాధ్యాయుడు ఎస్జిటి ఉపాధ్యాయ సంఘం నాయకులు అయ్యల సంతోష్ శుక్రవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలనే ఆలోచన సరియైనదికాదని, మండు టెండల్లో ఉపాధ్యాయులకుశిక్షణ ఇవ్వడం వారి ఆరోగ్య దృష్ట్యా పలు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. పలువురు ఉపాధ్యాయులు ఓపెన్ డిగ్రీ, ఓపెన్ PG, వివిధ పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుందన్నారు. అధికారులు ఏసీలలో కూర్చొని పనిచేసుకుంటారని, ఉపాధ్యాయులకు మాత్రం 45డిగ్రీలఉష్ణోగ్రత ఉన్నవేసవి సెలవులో శిక్షణ కార్యక్రమాలలోఎలా పాల్గొనాలని ఆయన ప్రశ్నించారు. వేసవిలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తున్నమన్నారు. జూన్ ప్రారంభంలో కానీ జులైలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం అలోచించి నిర్ణయాలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జిల్లా జడ్జి ని మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ జిల్లా జడ్జి గా బాధ్యతలు చేపట్టిన జీవీఎన్ భారత లక్ష్మి ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా స్థితి గతులపై చర్చించారు. జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ పేర్కోన్నారు.



## వరంగల్ సభకు వెళితే సంక్షేమ పథకాలకు అనర్హులా?

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేష్**

**సూర్య,లింగంపేట్**



వరంగల్ సభకు వెళితే సంక్షేమ పథకాలకు అనర్హులని కొంత మంది కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో మెస్సేజ్ వైరల్ చేయ డం సరైనపద్ధతి కాదని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీవిత రమేష్ అన్నారు. ఆయన శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు వరంగల్ ఎల్కతుర్తి లో ఈ నెల 27 న బిఅర్ఎస్ రజతోత్సవ సభకు గ్రామాలలో నుండి ఎవరు పోవద్దని ఎవరైనా పోతే వారికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు రాజీవ్ వికాస్ యువశక్తి, ఇందిరామ్మా ఇల్లు తో పాటు అనేక పథకాలకు అనర్హులును చేస్తామని అంటూ కొంతమంది కాంగ్రెస్ మండల నాయకులు గ్రామాల లోని వాట్సాప్ సోషల్ మీడియాలో హెచ్చరి స్తున్న తీరు సూచనీయమన్నారు. అలాగే గ్రామ స్థాయి నాయకులకు, మండల కోఆర్డినేటర్ లు ఈ విషయంలో మన నాయకుడు సీరియస్ గా ఉన్నారని గ్రామ స్థాయి నాయకులకు హెచ్చరిక చేస్తూన్న మెసేజ్ సోషల్ మీడియాలో శనివారం తెగ వైరల్ అవుతున్నాయని అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చిన పార్టీలను పక్కన పెట్టి అందరిని కలుపుకొని సంక్షేమ పథకాలు అందేలా చూడాలి కానీ ఇలాంటి ప్రకటనలు చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఓ నాయకుడి పేరిట ఈ మెసేజ్ రావడంతో బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వక్తం చేస్తున్నమన్నారు. ఏది ఏమైనా ఎవరి స్వేచ్ఛ వారిదేనన్నారు. ఇలాంటి ప్రకటనతో ఎవరికీ నష్టం ఎవరికీ లాభంతో ప్రజలే నిర్ణయస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్సింలు,బొల్లు శ్రీకాంత్,నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యే విధంగా కృషి చేయాలి

**సూర్య- బిక్కనూర్**



గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యే విధంగా ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని, జిల్లా ఉపవైద్యాధికారి ప్రభు కిరణ్ సూచించారు. శుక్రవా రం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఓపి రికార్డులను పరిశీలించారు. ఆసు పత్రికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా, వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి యెమిమా, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ సిబ్బంది ఉన్నారు

## రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించాలి




**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర ప్రభుత్వం అమలు విచ్చేస్తున్న పథకాలను గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి వివరించాలని, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ యూత్ కాంగ్రెస్ మండల నాయకులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మల్లుపల్లెలో గడ్డివాములు దగ్నం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని మల్లుపల్లి గ్రామా నికి చెందిన బోరెడ్డి పద్మా రెడ్డికి సంబంధించిన గడ్డివాములకు గుర్తుతెలియని దుండగులు శుక్రవారం నిప్పంటించడంతో సుమారు పదివేల రూపాయల నష్టం జరిగినట్లు రైతు తెలిపారు. పశువుల మేత కోసం వ్యవసాయ క్షేత్రం వద్ద నిల్వ ఉంచిన గడ్డి వాములను గుర్తుతెలియని దుండగులు దగ్నం చేశారని, పశుసంవర్ధక శాఖ అధికారులు తనను ఆదుకోవాలని కోరారు.

## వ్యాధుల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**సూర్య- బిక్కనూర్**




వ్యాధుల నివారణకు పరిసర ప్రాంతాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మండల వైద్యాధికారి యెమిమా చెప్పారు. శుక్రవారం ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దివ్య, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు భీమ్‌గల్ బంద్

**సూర్య,భీమ్‌గల్**

హిందువులను లక్ష్యంగా చేస్తూ ఉగ్రవాదులు చేసిన మారణఖాండను నిరసిస్తూ నేడు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బంద్ కు పిలునిచ్చారు. బంద్ కు కులాలను పక్కన పెట్టి హిందువులు ఏకంగా ఉండి బంద్ ను విజయవంతం చేయాలని వారు కోరారు. ఉగ్రవాదుల దాడుల్లో అసువులు బాసిన హిందువుల ఆత్మలకు శాంతి చేకూరాలని నివాళి అర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం నిర్వహించే బంద్ లో వ్యాపారులు పాల్గొని విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ భీమ్‌గల్ పట్టణ శాఖ వారు కోరారు.

# వాక్ఫ్ సవరణ బిల్లు పేద ముస్లింల అభివృద్ధి కోసమే

### -బిజెపి మండల అధ్యక్షులడు బొల్లారం క్రాంతికుమార్

**సూర్య,లింగంపేట్**



బీజేపీ కేంద్రంలో తీసుకొచ్చిన వాక్ఫ్ బిల్లు పేద ముస్లింల అభివృద్ధి కోసమే నని బిజెపి మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్ అన్నారు. శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలో విలేకరులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలో రైల్వే భూముల 9 వందల వేల ఎకరాల భూమి వాక్ఫ్ చేతిలో ఉందని దానిలో 77 వేల ఎకరాలు తెలంగాణలో ఉన్నాయాన్నారు.తమిళనాడు రాష్ట్రంలో తిరువలపల్లి అనే ఒక ఊరు మొత్తం వాక్ఫ్ ఆక్రమణంలో ఉందని ఢిల్లీలో ఉన్నటువంటి ప్రధానమైన భూములు వాక్ఫ్ భూములుగానే ఉన్నాయన్నారు.ఈ భూముల నుండి భారతదేశం మొత్తం మీద కేవలం 160 కోట్ల ఆదాయాన్ని మాత్రమే వాక్ఫ్ వారు చూపిస్తున్నారని పేర్కొన్నారు.పార్లమెంట్లో ఈ వాక్ఫ్ సవరణ అనంతరం 12000 వేల కోట్ల ఆదాయాన్ని భారత ప్రభుత్వం ఈ దేశంలో ఉన్నటువంటి పేద ముస్లింల అభివృద్ధి కోసం వినియోగిస్తానని చెప్పి మాట ఇవ్వడం జరిగింది. వాక్ఫ్ భూములు కేవలం ముస్లిం అగ్ర నాయకుల చేతుల్లో మాత్రమే ఉన్నాయి వీరు మాత్రమే ఈ భూముల నుండి ఆదాయాన్ని పొందుతున్నారు. ఈ భూములను ప్రభుత్వ పరం చేస్తూ వాక్ఫ్ ఆస్తుల నుండి వచ్చిన ఆదాయాన్ని దేశ అభివృద్ధి కోసం పేద ముస్లింల అభివృద్ధి కోసం వినియోగిస్తారని పేద ముస్లింలు ఈ బిల్లు గురించి అధైర్య పడవద్దని పలు రాష్ట్రాలలో ఈ బిల్లును గురించి తెలిసినటువంటి ముస్లింలందరూ మోడీ గారి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని కొందరు ఈ వక్స్ భూముల నుంచి లాభపడే వారు మాత్రమే పనికట్టుకుని ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. పేద ముస్లింలు గమనించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాపు రెడ్డి,జిల్లా ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు మహారాజుల మురళి,జిల్లా కార్యవర్గ సభ్యులు జక్షాని దత్తు రాములు, వెంకట్రావు, మండల ప్రధాన కార్యదర్శిలు విష్ణువర్ధన్, సుభాష్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పెద్ద సంగీత,బీజేవైఎం మండల అధ్యక్షుడు రజనీకాంత్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు అంద్యాల ఉదేశ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రాజారాం బాలయ్య కిసాన్ సాంగ్ మండల అధ్యక్షుడు చేపూరి పోశెట్టి,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్,బిజెపి సీనియర్ నాయకులు శివన్న, నవీన్ కుమార్, చేపూరి వంశీకృష్ణ,బూత్ అధ్యక్షుడు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## పహల్గం లో ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**సూర్య-మోపాల్**



జమ్మూకాశ్మీర్ లోని పహల్గంలో ఉగ్రదాడి ని తీవ్రంగా ఖండిస్తున్నా మని వివెచ్ పీ జిల్లా సహా కార్యదర్శి ధాత్రిక రమేష్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా లో ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దహనం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరో సర్జీకల్ స్ట్రైక్ చేసి ఉగ్రవాదుల పని పట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వివెచ్ పీ జిల్లా కార్యదర్శి దయానంద్, ఉపాధ్యక్షుడుఆనంద్,కోశాధికారి శేఖర్, సంపార్క్ ప్రముఖ్ శేఖర్, నగర అధ్యక్షుడు శ్రీనివాస్, బజరంగ్ దళ్ జిల్లా సహా సంయోజక మహేష్, సురేష్, సాయికిరణ్, తరుణ్, కార్తీక్, రాజ్ పుత్, తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా దినోత్సవం

**సూర్య రాజంపేట**



రాజంపేట పి ఎస్ సి లో శుక్రవారం ప్రపంచ మలేరియా దినో త్సవం కార్యక్రమం జరుపబ డును మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. ఆమె మాట్లాడుతూ దోమతెరలు వాడండి దోమ కాటుకు గురికాకండి నిలువ నీరు ఉంచకండి దోమల్ని పెంచకండి చికిత్స కన్నా ముందు జాగ్రత్త మిన్న పరిసరాల శుభ్రంగా ఉంచుదాం ఆరోగ్యాన్ని పెంచుదాం. నీటి తొట్టెలు శుభ్రం చేద్దాం దోమలు పెరుగుట ఆపేద్దాం ప్రతి ఫ్రైడే డ్రై డే పాటిస్తాం పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత దోమల్ని అరికట్టడం మన అందరి బాధ్యత దోమల్ని పుట్టనివ్వద్దు కుట్టని వ్వవద్దు ఇంటింటే దోమతెర ఇక ఇక రాదు మలేరియా. ఈ కార్యక్ర మంలో డాక్టర్ సంగీత, సూపర్వైజర్ మంజూర్, గంగామణి, సంతోష్. ల్యాబ్ టెక్నీషియన్, పద్మ ఫార్మసిస్ట్, సునీత, ఇందిరా స్టాఫ్ నర్స్, ఎ ఎన్ యమ్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాలికుంటు టీకాలను తప్పనిసరిగా వేయించాలి

### - జిల్లా పశు వైద్యాధికారి

**సూర్య రెంజల్**



మూగజీవాలకు గాలికొంటూ టీకాలను తప్పనిసరిగా వేయిం చాలని జిల్లా పరిషత్ వైద్యాధికారి డాక్టర్ రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలో పశు వైద్య కార్యాలయ ఆవరణలో ఆవులకు గేదెలకు గాలికుంటు టీకాలను తప్పనిసరిగా వేయించాలని సూచించారు. రైతులు ప్రభుత్వ అందిస్తున్నటువంటి ఉచిత గాలికుంటు టీకాలను వేయించి వ్యాధి నివారణ చేపట్టాలన్నారు. గాలికుంటు వ్యాధిని రాష్ట్రం నుండి దేశం నుండి తరిమివేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి విట్టల్, జూనియర్ పశు వైద్యాధికారులు నాగరత్నం, గంగరాజు, సిబ్బంది నవీన్, లక్ష్మణ్, సావిత్రి , గోపాలమిత్ర సభ్యులు భాస్కర్ యశ్వంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సందడి చేసిన ప్రభుత్వ పీజీ కళాశాల

## కెమిస్ట్రీ విభాగం విద్యార్థులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కామారెడ్డి, పీజీ కెమిస్ట్రీ విభాగం విద్యార్థులు శుక్రవారం ఆటపాటలతో దుమ్ము రేపారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సందడిగా వీడ్కోలు పలికారు. వీరి సందడితో విభాగం మొత్తం మారుమోగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయకుమార్ అధ్యక్షతన వీడ్కోలు సభ ప్రారంభం కాగా, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యతోనే అపారమైన ఉన్నత ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ప్రతి ఒక్క విద్యార్థి తమ తల్లిదండ్రుల కలలు నెరవేర్చే విధంగా ముందుకు సాగాలన్నారు. ఒకవైపు ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుంటూనే మరోవైపు ఉన్నత అభ్యాసాన్ని కూడా కొనసాగించాలని అన్నారు. ప్రస్తుతం స్వయంప్రతిపత్తి కలిగినటువంటి ప్రభుత్వ పీజీ కళాశాలలో ఆర్ట్స్ మరియు సైన్స్ పీజీ విభాగం కోర్సులు అన్నీ కూడా సంతృప్తికరంగా సాగుతున్నట్లు చెప్పారు. నేటితరం విద్యార్థులు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలవాలన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. కిష్టయ్య మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించాలంటే క్రమశిక్షణ,పట్టుదల,దృఢ సంకల్పం,నిరంతర కృషి అవసరమని,వీటితోపాటు అద్భుతమైన మనస్తత్వాన్ని స్ఫూర్తిదాయకమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులచే నిర్వహించిన ఆటపాట ఆహుతలను అలరించాయి.ఆటపాటలతో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. విద్యార్థులు తమ గత స్మృతులు నెమరు వేసుకున్నారు. అనంతరం భారంగా అక్కడి నుండి కదిలారు.ఈ కార్యక్రమంలో వార్షిక సమన్వయకర్త డాక్టర్ పి. విశ్వప్రసాద్, రసాయన శాస్త్ర ఆచార్యులు మానస, రాజశ్రీ,డాక్టర్ శారద, శ్రీలత, డాక్టర్ జి. శ్రీనివాసరావు, శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ ముష్కర దాడి పిరికిపంద చర్య

### -దాడిని తీవ్రంగా ఖండించిన లింగంపేట్ ముస్లిం పెద్దలు

**సూర్య,లింగంపేట్**



కాశ్మీర్ దాడి పిరికిపంద చర్యని దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు లింగంపేట్ ముస్లిం పెద్దలు తెలిపారు.శుక్రవారం లింగంపేట మండల కేంద్రంలోని సామూ హిక ప్రార్థన సందర్భంగా ముస్లిం పెద్దలు,యువకులు కాశ్మీర్ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా ఇస్లాం ఎప్పుడు టెర్రరిజాన్ని ప్రోత్సహించదన్నారు.శాంతి సోదర స్వభావ సమానత్వమే ఇస్లాం ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ కద్రియ రామాజీద్ హిమామ్ వజీర్ బిగ్,కుల పెద్దలు, గ్రామ మైనార్టీ యువకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ మండ ల కేంద్రంలో నూతన ంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం కొత్తగా ఎంపికైన లబ్ధిదారుల ఖాళీ స్థలాలను ఎంపీడీవో గంగాధర్ శుక్రవారం పరిశీలించారు. ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసి ఆమోదించిన లబ్ధిదారుల యొక్క ఖాళీ స్థలాలను ఉన్నాయా లేవా అని ఆయన ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఇందిరమ్మ కమిటీలు ఆమోదించిన లబ్ధిదారులకు ఇండ్లు నిర్మించు కునేందుకు స్థలాలు ఉన్నాయో లేవో అని పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పంచాయతీ కార్యదర్శి బీమ్ రావు స్థానిక నాయకులు గాండ్ల రమేష్, రాము రాథోడ్, జహంగీర్ లతోపాటు తదితరులు ఉన్నారు.

## వడ దెబ్బ తగిలి గొర్రెల కాపరి మృతి

**సూర్య రెంజల్**



మండలంలోని బాగేపల్లి గ్రామానికి చెందిన ఓ గొర్రెల కాపరి వడ దెబ్బ తగిలి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తుల సమాచారం మేరకు సిరిగిరి పెద్ద మల్లయ్య 63 సంవత్సరాలు అని వ్యక్తి వడదెబ్బ తగలడంతోనే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడు గొర్రెల కాపరిగా పనిచేస్తూ ఉండేవాడని, గురువారం గొర్రెలను తోలుకొని గ్రామానికి చేరుకున్న సమయంలో ఎండ దెబ్బ తగలడంతోని గ్రామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కుప్పకూలి పడిపోయాడని గ్రామస్తులు తెలిపారు. వైద్య బృందం సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా వడదబ్బతోనే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుటుంబానికి ఆదుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ అన్నారు. అనంతరం గ్రామంలో అంత్యక్రియను నిర్వహించారు.

## ఆటో యూనియన్ గ్రామ కమిటీ ఎన్నిక

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలో ఆటో యూనియన్ గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆటో యూనియన్ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం గ్రామంలోని బస్టాండ్ సమీపంలో గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ యూనియన్ సమస్యల పరిష్కారాన్ని కోసం చేసుకునేందుకై కమిటీ అధ్యక్షులుగా నీలం సాయిలు, ఉపాధ్యక్షులుగా నజీబ్, కోశాధికారిగా మోహిన్ పాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ డ్రైవర్లు తదితరులు ఉన్నారు.

### పాహల్గం ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి

## నివాళులు అర్పించిన బీర్కూరు గ్రామస్తులు

**సూర్య,బీర్కూర్.**



బీర్కూరు మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించారు. జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులు మరణించిన వారి ఆత్మ కు శాంతి చేకూరాలని మండలంలోని గ్రామస్తులు కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం గ్రామస్థులు మాట్లాడుతూ గతంలో సర్జికల్ స్ట్రైక్ ద్వారా బుద్ధి చెప్పిన పాకిస్తాన్ కు అంతకు బీకరమైన రీతిలో బుద్ధి చెప్పే విధంగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.

### వాతావరణ మార్పులపై పంచాయతీ

## కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం

**సూర్య,బీర్కూర్.**




బీర్కూర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వాతావరణ మార్పులపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిషత్ అధికారి మహబూబ్ మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు మానవుని పై ప్రభావం అంశంపై మరియు వడదెబ్బకు గురికాకుండా ఏ విధంగా కాపాడుకోవాలని కార్యదర్శులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గిరీష్, సిహెచ్ఓ సుధాకర్, ఏఎన్ఎం లు పంచాయతీ కార్యదర్శులు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలు దృశ తల్లిదండ్రులకు సూచనలు

**సూర్య రాజంపేట**

తెలంగాణ రాష్ట్రం లో పదవ తరగతి ఫలితాలు రాబోతున్నాయి కావున విద్యార్థులకు తల్లిదండ్రులకు సూచనలు ఫలితాలు ఎలా ఉన్నా మీరు మీ పిల్లలకు మద్దతుగా ఉండండి. "పరీక్షలు జీవితంలో ఒక భాగమే కానీ పరీక్షలే జీవితం కాదు" అని వారికి అర్థమయ్యే విధంగా చెప్పండి.కౌమార దశలో పిల్లలకు క్షణికావేషాలు ఎక్కువ కాబట్టి వారి ప్రవర్తనని ఆలోచనలని ఈ సమయంలో ఓ కంట పరిశీలిస్తూ ఉండండి. వారితో స్నేహంగా ఉంటూ ధైర్యాన్ని ,తోడ్పాటుని అందించండి మీరు ఎప్పుడైతే వారితో స్నేహంగా ఉంటారో అప్పుడే మీ పిల్లలతో మీ అనుబంధం దృఢంగా ఉంటుంది.15 సంవత్సరాలు దాటిన పిల్లలతో తల్లిదండ్రులు కచ్చితంగా స్నేహంగా ఉండాలి అప్పుడే వారు ప్రతి విషయం మీతో పంచుకోగలుగుతారు, ఏ పని చేయాలన్నా మీతో ఆలోచించి నిర్ణయం తీసుకోగలుగుతారు.మార్చి నెలలో రాసిన పరీక్షల్లో ఫెయిల్ అయితే తిరిగి మే నెలలో సప్లిమెంటరీ రాసుకోవచ్చు జూన్లో తిరిగి మీ చదువు మీరు చదువుకోవచ్చు కానీ తొందరపడి జీవితం అనే పరీక్షలు ఓడిపోతే మాత్రం మళ్లీ రాసుకునే అవకాశం ఉండదు




.పరీక్షలు కేవలం మీరు ఇప్పటి వరకు చదివిన చదువుకు మాత్రమే కొలమానం కానీ జీవితానికి కాదని గుర్తుంచుకోవాలి ఇప్పుడు గొప్ప స్థాయిలో ఉన్న వారందరూ కూడా ఒకప్పుడు ఏదో ఒక దశలో ఎక్కడో ఒక దగ్గర ఓటమి చెందిన వారే, ఓటమి నుండి పాఠాలు నేర్చుకుని తిరిగి విజయం వైపు అడుగులు వేయడం ధైర్యవంతుల లక్షణం. క్షణికావేశంలో తప్పిదాలు చేసి ఆత్మహత్య చేసుకోవడం పిరికి వారి లక్షణం.ధీరులుగా ఓటమికి కారణాలు విశ్లేషించి కారణజన్ములు కావాలి కానీ ఒకరి బాధకు కన్నీటికి మీరు కారణం కాకూడదు. విద్యార్థులకు ఫలితాలు ఆశించిన స్థాయిలో రాకపోతే ఒత్తిడికి గురి అవ్వడం సహజం, ఆ ఒత్తిడిని ఎదుర్కోవడానికి ఏదైనా కామెడీ సినిమా చూడండి, నచ్చిన పాటలు వినండి లేదా మీకు నచ్చిన ఆటలు ఆడండి, మీ ఆప్తులతో లేదా దగ్గరి స్నేహితులతో మాట్లాడండి ఇంకా బాధగా ఉంటే మీ అధ్యాపకులు లేదా ఉపాధ్యాయులు మీకు భరోసా ఇవ్వగలిగే వ్యక్తులతో మాట్లాడండి వీలైతే వారిని ప్రత్యక్షంగా కలుసుకోండి ఇలా చేయడం వల్ల కొన్ని గంటలు లేదా ఒకటి రెండు రోజులలో ఒత్తిడి నుండి బయటపడి సాధారణ సానుకూల స్థాయికి రాగలుగుతారు.ఓటమిని రుచి చూడని వాడు ఎన్నటికీ విజేత కాలేడు విజయాన్ని ఆస్వాదించలేడు,ఎంత గొప్ప విజేతలైన అప్పుడప్పుడు ఓటమి నుండి పాఠాలు నేర్చుకుంటారు" అని గుర్తుంచుకోండి.ఇంకా సేవలు అవసరమైతే టెలి మానస్ నెంబర్ 14416 కి ఫోన్ చేయండి అక్కడ సైకాలజిస్టులు మీతో మాట్లాడుతారు లేదా నా నెంబర్ 93477777 47 కు ఫోన్ చేయండి.రమేశ్ చైతన్య M.BA, MA,హ్చ్ జూనియర్ లెక్చరర్.మోటివేషనల్ స్పీకర్ ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ లైఫ్ స్కిల్స్ కోచ్. అన్నారు..

# ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

## - 2030 నాటికి మలేరియా నిర్మూలనే లక్ష్యం

**సూర్య- నవీపేట్**

ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మండలంలో గల బినోల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్స్ తో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. దోమకాటు ద్వారా కలిగే ప్రాణాంతక వ్యాధి మలేరియా, పరాన్నజీవి అయిన ఆడ అనాఫిలిస్ దోమ ద్వారా ఇది వ్యాపిస్తుంది. కొన్ని సందర్భాల్లో ప్రాణాంతకమవుతుంది. మలేరియాకు ఐదు జాతులు కారణం కాగా వాటిలో ప్లాస్మోడియా ఫాల్సిపరం, ప్లాస్మోడియం హైవాక్స్ తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తాయి. దీని గురించి అవగాహన కలిగి ఉండి ప్రపంచవ్యాప్తంగా




మలేరియాను నియంత్రి ంచాలనే ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ 2007, మేలో జరిగిన 60వ అసెంబ్లీలో ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా వరల్డ్ మలేరి యా దినోత్సవాన్ని జరుపుకోవాలని తీర్మానిం చింది. 2008 నుండి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25వ తేదీన ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహి స్తారు. ఈ సందర్భంగా వైద్య అధికారిని కావ్య మాట్లాడు తూ. మలేరియా అంతం మన పంతం, మలేరి యా వ్యాధి నిర్మూలన, ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని ఆమె అన్నారు. 2030 నాటికి మలేరియాను నిర్మూలించాలని లక్ష్యంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ సహా అనేక దేశాలు కృషి చేస్తున్నాయని, ఈ లక్ష్యాన్ని సాధించడానికి మలేరియా కేసుల సంఖ్యను మరియు మరణాల రేటును 90 శాతం కు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుని ముందుకెళ్తున్నామని అన్నారు. దోమతెరలు వాడి దోమ కాటు నుండి రక్షించుకోవాలని, నీటి నిలువ లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ప్రవళిక, వెంకటేశ్వరరావు, గోదావరి, రాణి, వినయ కుమారి, కిషన్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పనులను వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మిషన్ భగీరథ అధికారులను శుక్రవారం ఆదేశించారు. మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్గుల్ (నిజామాబాద్ జిల్లా) నుండి కామారెడ్డి కి సరఫరా చేసే మిషన్ భగీరథ 14 కిలోమీటర్ల పైప్ లైన్ పనులు వేగంగా పూర్తిచేయాలని అన్నారు. కామారెడ్డి మున్సిపల్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు నీటి సరఫరా చేస్తున్న వివరాలు ఎరోజుకు ఆరోజు సమర్పించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. రోజువారీ కామారెడ్డి కి వస్తున్న నీరు వార్డుల వారీగా సరఫరా చేస్తున్న వివరాలు ప్రతీరోజు సమర్పించాలని అన్నారు. పట్టణ ప్రాంతంలో రీచార్జ్ స్ట్రక్చర్స్ నిర్మాణాలు చేపట్టాలని, ఇంకుడు గుంతలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వచ్చే వర్షాకాలం నాటికి రేచర్జీ స్ట్రక్చర్స్ నిర్మించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్, మిషన్ భగీరథ ఎస్ఈ రాజేంద్ర కుమార్, ఈఈ నరేష్, మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, ఏఈఈ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి చట్టం

## -కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**సూర్య,లింగంపేట్**




భూ సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి చట్టం అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. ఆయన శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూభారతి సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి సదస్సులో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన భూభారతి సదస్సులో ఇప్పటివరకు1416 దరఖాస్తు స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీ లించాలని అధికారులకు ఆదేశించారు. భూభారతి సదస్సుల అనంతరం దరఖాస్తులపై ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో జరిగే భూభారతి సదస్సుకు రైతులు తమ భూ సమస్య కు అధికారులకు స్పష్టంగా చెప్పి దానికి సంబంధించిన ఆధారాలను దరఖాస్తుకు జిరాక్సులు జతపరిచి అధికారులకు ఇవ్వాలన్నారు.శుక్రవారం నిర్వహించిన భూభారతి సదస్సుకు భవానిపేట్ లో 232, ముంబాజిపేటలో 290, లింగంపేటలో 139 దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ సురేష్ తెలిపారు.లింగంపేటలో నిర్వహించిన భూభారతి సదస్సులో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డిఓ మన్నే ప్రభాకర్, ఎంపీడీవో సురేష్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ భగత్, జూనియర్ అసిస్టెంట్లు రవి,లక్ష్మణ్ రెవిన్యూ బృందం పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**సూర్య,బీర్కూర్.**



బీర్కూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. 1999-2000 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ముచ్చటించుకున్నారు. కష్ట సుఖాలు మరియు యోగక్షేమాలను తెలుసుకున్నారు. తమకు బోధించినటువంటి గురువులకు సన్మానం నిర్వహించి ఆటపాటలతో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధాకృష్ణ, మేకల విట్టల్, కిరణ్, దశరథ్, జ్ఞానేశ్వర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ దొంగ హల్ చల్

## -కండ్లలో కారం చల్లి నగల దొంగతనం

**సూర్య- నవీపేట్:**



వృద్ధురాలి కళ్ళలో కారం చల్లి నగలను దొంగలించిన మహిళను స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నారాయణ పూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు మహారాష్ట్రలో గల బంధువుల పెండ్లికి వెళ్లి తిరిగి వస్తూ శుక్రవారం సాయంత్రం నవీపేట్ బస్టాండ్ లో గల మూత్రశాలలోకి మూత్ర విసర్జనకు వెళ్ళింది. వెళ్లడానికి గమనించిన గుర్తు తెలియని మహిళ వృద్ధురాలిని వెంబడించి ఆమె కళ్ళలో కారం చల్లి చెవులకున్న పడిగెలు లాగిన రాకపోవడంతో చాకుతో చెవులను కోసి చెవులకు ఉన్న పడిగెలు, మెడలో బంగారాన్ని లాక్కొని పారిపోతుండగా స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. మహిళ దొంగతో పాటు చాకు ను స్వాధీనం చేసుకున్న పోలీసులు ఆమెను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆమెతోపాటు మరో మహిళా ఉన్నట్టు స్థానికులు చెప్తున్నారు.

# మద్దెల చెరువు నుండి పిట్లం వరకు రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మద్దెల చెరువు నుండి పిట్లం వరకు గల రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో అటవీ, రోడ్లు భవనాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మద్దెల చెరువు నుండి పిట్లం వరకు గల రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని, అడవి కానీ ప్రాంతంలో చెట్లు నరికివేతకు అటవీ శాఖ అనుమతి జారీ చేయడం జరిగిందని తెలిపారు. అడవి కానీ ప్రాంతంలో ఉన్న చెట్లను శాఖాపరమైన పద్ధతిలో పరిహారం చెల్లించి తొలగించవలసిందిగా రోడ్లు భవనాల శాఖను కలెక్టర్ ఆదేశించారు. అట్టి ఫారెస్ట్ రీచ్ లో స్టేజి 1 పర్మిషన్ కొరకు వెంటనే చర్యలు తీసుకొని పనులు మొదలు పెట్టవలసిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వీణ, రోడ్లు భవనాల శాఖ ఈఈ రవి శంకర్, ఎఫ్.డి. ఒ. రామకృష్ణ, ఎఫ్.ఆర్. ఒ. రవి, ఏఈఈ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష

**సూర్య రెంజల్**

వాహనాల తనిఖీ చేపట్టిన సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి జైలు శిక్ష పడినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే మండలంలోని కందకుర్తి చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేపడుతున్న సమయంలో మద్యం తాగి వాహనాన్ని నడిపిన షేక్ అక్బర్ నీల గ్రామానికి చెందిన వ్యక్తి ని బోధన్ కోర్టులో హాజరు పరచగా రెండు రోజులు జైలు శిక్ష ను బోధన్ సెకండ్ క్లాస్ జడ్జి శ్రీ శేష తల్ప విధించినట్లు ఎస్సై తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.

# పోషణ పక్వాడా పై అంగన్వాడీలకు అవగాహన

## - సామూహిక శ్రీమంతాలు - గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు
## - ముఖ్యఅతిథిగా జిల్లామహిళ శిశు సంక్షేమ అధికారినీ ప్రమీల

**సూర్య ఎల్లారెడ్డి**

మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారిని స్వరూప రాణి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బాలా గౌడ్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం పోషణ పక్వాడ పై అవగాహన సదస్స ఏర్పాటు చేశారు, పోషణ పక్షం కార్యక్రమం ను ఎల్లారెడ్డి ప్రాజెక్ట్ స్థాయిలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా శిశుసంక్షేమ శాఖ అధికారి ప్రమీల హాజరయ్యారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని ప్రమీల మాట్లాడుతూ ఈ నెలలో పోషణ పక్షం కార్యక్రమాలు ఎల్లారెడ్డి ప్రాజెక్ట్ పరిధి లోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో




నిర్వహించామని, పోషణ పక్వాడ లో మొదటి 1000 రోజుల పై దృష్టి గురించి లబ్ధిదారుల మోడ్యూల్ ని ప్రజాదరణ పొందించుట గురించి సి ఎం ఏ ఎం/ఎస్ ఎస్ పి మాడ్యుల్ అమలు ద్వారా పోషకాహార లోపం నివారించడం,పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవన శైలి గురించి, అలాగే 1000 డేస్ ప్రాముఖ్యత గర్భం ధరించిన నుండి బిడ్డకు రెండేళ్లు వచ్చే వరకు గడిచే దశ గురించి , పోషకాహార ప్రాముఖ్యత గురించి తెలియజేశారు , అనంతరం ఎల్లారెడ్డి శిశు సంక్షేమ శాఖ అధికారి సరూప రాణి




మాట్లాడుతూ ముర్రు పాల ప్రాముఖ్యత గురించి,గర్భిణీ, బాలింతలు ,తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు,. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ ,బాలింతలు, పిల్లలకు ఇచ్చే పోషకాహారం గురించి, ఎస్ ఏ ఎం , ఎం, ఏ, ఎం , పిల్లలకి ఇచ్చే బాలామృతం ప్లస్, సీజనల్ ఫుడ్ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో, సామూహిక శ్రీమ%శీ%తాలు ,అన్నప్రాసన లు, ,అక్షరాభ్యాసం, ప్రీ స్కూల్ కార్యక్రమాలు, గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. అనంతరం న్యూట్రిషన్ కి సంబంధించిన ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో, శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు , భారతి, హారతి, వినోదిని, లత, రాజేశ్వరి, శిశు సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ లచ్చి గారి మహిపాల్ , రవి, ఉబకాయాన్ని తగ్గించడానికి జూనియర్ అసిస్టెంట్, కళ్యాణి, బ్లాక్ కోఆర్డినేటర్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు .

### మధ్యల చెరువు నుండి పిట్లం వరకు
## రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి
### - జిల్లా కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మద్దెల చెరువు నుండి పిట్లం వరకు గల రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో అటవీ, రోడ్లు భవనాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మద్దెల చెరువు నుండి పిట్లం వరకు గల రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని, అడవి కానీ ప్రాంతంలో చెట్లు నరికివేతకు అటవీ శాఖ అనుమతి జారీ చేయడం జరిగిందని తెలిపారు. అడవి కానీ ప్రాంతంలో ఉన్న చెట్లను శాఖాపరమైన పద్ధతిలో పరిహారం చెల్లించి తొలగించవలసిందిగా రోడ్లు భవనాల శాఖను కలెక్టర్ ఆదేశించారు. అట్టి ఫారెస్ట్ రీచ్ లో స్టేజి 1 పర్మిషన్ కొరకు వెంటనే చర్యలు తీసుకొని పనులు మొదలు పెట్టవలసిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వీణ, రోడ్లు భవనాల శాఖ ఈఈ రవి శంకర్, ఎఫ్.డి. ఒ. రామకృష్ణ, ఎఫ్.ఆర్. ఒ. రవి, ఏఈఈ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనం, వరి ధాన్యం కుప్పకు నిప్పంటిచ్చిన అల్లుడు

**సూర్య, నాగిరెడ్డి పేట్**



అప్పుగా ఇచ్చిన డబ్బులను సకాలంలో చెల్లించకపోవడంతో ప్రతీకారంతో అల్లుడు బిడ్డనిచ్చిన మామ టీవీఎస్ ఎక్సెల్ వాహనం తోపాటు వరి ధాన్యం కుప్పకు నిప్పంటించి దగ్ధం చేసిన ఘటన కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలోని మాసాని పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మాసానిపల్లి గ్రామానికి చెందిన చాకలి బాలమణి, సాయిలు అనే దంపతులు తమ బిడ్డనిచ్చిన అల్లుడైన బాలకృష్ణ కుటుంబం వద్ద రెండు లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నారు. అప్పుగా తీసుకున్న డబ్బులను తిరిగి చెల్లించడానికి సమయం మించి పోవడంతో ప్రతికారంగా తమ కూతురును ఇంటి వద్ద వదిలి వెళ్ళాడని, అనంతరం ఈనెల 23వ తేదీన తమ కూతురును తిరిగి తీసుకెళ్లాడన్నారు. జరిగిన విషయాన్ని మనసులో పెట్టుకొని తమ అల్లుడైన బాలకృష్ణ గురువారం రాత్రి చాకలి సాయిలు ఇంటిముందు గల టీవీఎస్ ఎక్సెల్ ను పూర్తిగా తగలబెట్టాడని, రాత్రివేళ ఏదో శబ్దం వస్తుందని బయటకు వచ్చి చూడగా, ఎక్సెల్ వాహనం పూర్తిగా కాలిపోయిందని, అలాగే ఊరు బయట ఉన్న వరి ధాన్యం కుప్పను కూడా తగలబెట్టాడని



చాకలి సాయిలు భార్య బాలమణి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేశారన్నారు. బాలమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పోరెడ్డి మల్లారెడ్డి తెలిపారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం రద్దుచేయండి
### - అయ్యల సంతోష్

**సూర్య -బాన్సువాడ**

వేసవిసెలవుల్లోఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు రద్దుచేయాలని కామారెడ్డి జిల్లా ఎస్టీటీ ఉపాద్యాయ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యల సంతోష్ డిమాండ్ చేశారు. బాన్సువాడ కుచెందిన ఉపాధ్యాయుడు ఎస్జిటి ఉపాధ్యాయ సంఘం నాయకులు అయ్యల సంతోష్ శుక్రవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలనే ఆలోచన సరియైనదికాదని, మండు టెండల్లో ఉపాధ్యాయులకుశిక్షణ ఇవ్వడం వారి ఆరోగ్య దృష్ట్యా పలు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. పలువురు ఉపాధ్యాయులు ఓపెన్ డిగ్రీ, ఓపెన్ PG వివిధ పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుంద న్నారు. అధికారులు ఏసీలలో కూర్చొని పనిచేసుకుం టారని,ఉపాధ్యాయులకు మాత్రం 45డిగ్రీలఉష్ణోగ్రత ఉన్నవేసవి సెలవులో శిక్షణ కార్యక్రమాలలోఎలా పాల్గొనాలని ఆయన ప్రశ్నించారు.వేసవిలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తున్నమన్నారు.జూన్ ప్రారంభంలో కానీ జులైలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం అలోచించి నిర్ణయాలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జిల్లా జడ్జి ని మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ జిల్లా జడ్జి గా బాధ్యతలు చేపట్టిన జీవీఎన్ భారత లక్ష్మి ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా స్థితి గతులపై చర్చించారు. జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు
## అయ్యే విధంగా కృషి చేయాలి

**సూర్య- బిక్కనూర్**

గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవా లు అయ్యే విధంగా ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని, జిల్లా ఉపవైద్యాధికారి ప్రభు కిరణ్ సూచించారు. శుక్రవా రం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఓపి రికార్డులను పరిశీలించారు. ఆసు పత్రికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా, వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి యెమిమా, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ సిబ్బంది ఉన్నారు

### వ్యాధుల నివారణకు పరిసరాలను
## పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**సూర్య- బిక్కనూర్**

వ్యాధుల నివారణకు పరిసర ప్రాంతాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మండల వైద్యాధికారి యెమిమా చెప్పారు. శుక్రవారం ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి ర్యాలీ నిర్వహించారు.

## ఉన్నత డిగ్రీలతో సమ్మెలో పాల్గొన్న పార్ట్ టైం అధ్యాపకులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తమ ఉన్నత డిగ్రీ లైనా పీహెచ్డీ, నెట్ (నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్) , సెట్ (స్టేట్ లెవల్ ఎలిజిబిలిటీ టెస్ట్) లను ప్రదర్శిస్తూ శుక్రవారం తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలోని పార్ట్ టైం అధ్యాపకులు నాలుగవ రోజు నిరవధిక సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్ట్ టైం అసోసియేషన్ అధ్యాపకులు మాట్లాడారు. తాము అనేక కష్టాలను పడి దేశం, రాష్ట్రంలోనే ఉన్నత చదువులైన పీహెచ్డీ, నెట్, సెట్ లను సాధించామని తెలిపారు. అంతే కాకుండా వివిధ రంగాల్లో పరిశోనలు చేసి ఉన్నత అర్హతలను పొందమని అన్నారు. యూనివర్సిటీల వారు నిర్వహించిన అన్ని రకాల పరీక్షలలో ఉతీర్ణత సాధించి తాము పార్ట్ టైం అధ్యాపకులుగా వివిధ విభాగాలలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం తమ సేవలను గుర్తించలేదని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం మమ్మల్ని గుర్తిం చి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ అనగా ఉద్యోగ భద్రత, మినిమం టైం స్కేల్ అమలు, నియామకాలలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి రేవంత్ రెడ్డి సర్కార్ మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. వారికి యూనివర్సిటీలోని కాంట్రాక్ట్ అధ్యాపకులు సైతం సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు అంకితభావంతో
## నిబద్ధతతో పనిచేయాలన్నారు
### - కామారెడ్డి ఎమ్మెల్యే

**- నూతన MLC లను సన్మానించిన TPUS తపస్ కామారెడ్డి జిల్లా శాఖ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




తెలంగాణ ప్రాంత ఉపాద్యాయ సంఘం కామారెడ్డి జిల్లా శాఖ పక్షాన అహల్యా బాయ్ హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి వేడుకలు జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ భావ నిర్మాణం లో రాణి అహల్యా బాయ్ హెూల్కర్ గారి సేవలు కొనియాడారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక అయిన ఉపాధ్యాయ MLC లు శ్రీ మల్కా కొమురయ్య ని మరియు పట్ట భద్రుల MLC చిన్న మైల్ అంజిరెడ్డి ను ఘనంగా సన్మానించారు. MLC లు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు ఎ ప్పుడికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్ళి పరిష్క రి స్తామని చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా కామారెడ్డి శాసన సభ సభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిబద్ధతతో,అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. రాష్ట అధ్యక్ష, కార్యదర్శులు కానుగంటి హన్మంత్ రావు గారు, నవాత్ సురేష్ గారు , ABRSM ప్రభారీ పాలేటి వెంకట్రావు గారు,రాష్ట్ర భాద్యులు రవీంద్రనాథ్ ఆర్య, రమేష్ కుమార్, సజ్జనం భాస్కరాచారి, మేక రాంచేంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి బునేకర్ సంతోష్,మరియు జిల్లా,మండల బాధ్యులు,సోదర సంఘ భాద్యులు పాల్గొన్నారు.

### రాష్ట ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించాలి

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర ప్రభుత్వం అమలు విచ్చేస్తున్న పథకాలను గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి వివరించాలని, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ యూత్ కాంగ్రెస్ మండల నాయకులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

### మల్లుపల్లెలో గడ్డివాములు దగ్నం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని మల్లుపల్లి గ్రామా నికి చెందిన బోరెడ్డి పద్మా రెడ్డికి సంబంధించిన గడ్డివాములకు గుర్తుతెలియని దుండగులు శుక్రవారం నిప్పంటించడంతో సుమారు పదివేల రూపాయల నష్టం జరిగినట్లు రైతు తెలిపారు. పశువుల మేత కోసం వ్యవసాయ క్షేత్రం వద్ద నిల్వ ఉంచిన గడ్డి వాములను గుర్తుతెలియని దుండగులు దగ్నం చేశారని, పశుసంవర్ధక శాఖ అధికారులు తనను ఆదుకోవాలని కోరారు.